నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 09, ఏప్రిల్ 2024 పేజీలు - 8

# సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా మహిళలు, విద్యార్థినులు జాగ్రత్త వహించాలి

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్గొండ జిల్లా బ్యూరో: విద్యార్థినులు, మహిళలు, సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌ల వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళ రక్షణ కొరకు పోలీస్‌శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళా భద్రత కొరకు పటిష్టమైన నిఘా షీ టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలకు, యువతులకు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటుందన్నారు. సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలి

### ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు పంపండి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



చివ్వెంల మేజర్ న్యూస్: రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. సోమవారం సూర్యాపేట మండలం ఇమాంపేటలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు 354896 మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా ఉందదని ఇప్పటి వరకు 241000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని తెలిపారు. రైతులు, తాలు,తేమ శాతం 17 మించకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలని తేవాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 281 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం శుద్ధి యంత్రాలు, తేమశాతం మిషన్లు, టార్ఫిలిన్లు, గోనె సంచులు అందుబాటులో ఉంచాలని అలాగే టెంట్లు, నీటి వసతి కల్పించాలని అదేవిధంగా వేసివి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ మోహన్ బాబు, తహసిల్దార్లు శ్యామ్ సుందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, డిటి నాగలక్ష్మి, ఎపిఎం బాబు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ జిల్లా మేజర్ న్యూస్ : నల్లగొండ ప్రజలందరికి రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటరెడ్డి వెంకట్‌రెడ్డి శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది అన్నారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపి క్రోధీనామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలంతా కుటంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# నేడు పిల్లి రామరాజు బిజెపిలో చేరిక



### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో...

### 100 కార్ల కాన్వాయ్‌తో హైదరాబాద్‌కు తరలివెళ్లనున్న పిల్లి

నల్గొండ జిల్లా బ్యూరో



నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం బిసి యువనేత పిల్లిరామరాజు యాదవ్ మంగళవారం నాడు కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరనున్నారు. నల్లగొండ నుండి 100 కార్ల కాన్వాయ్‌తో అనుచర గణంతో హైదరాబాద్‌కు వెళ్లి పార్టీ కార్యాలయంలో బిజెపిలో చేరనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పిల్లి రామరాజు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరుపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. నల్లగొండ నుండి బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి పోటీ చేయగా ఆ పార్టీ నుండే రెబల్ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి 1లక్ష 7 వేల 405 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డికి 53073 ఓట్లు రాగా పిల్లిరామరాజు యాదవ్‌కు 27096 ఓట్లు పోలయ్యాయి. నల్లగొండ జిల్లాలో బిసి యువనేత అయిన రామరాజు వచ్చే ఎన్నికల్లో నయిన నల్లగొండ అసెంబ్లీ నుండి గెలుపొందాలని ఇప్పడినుంచే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిజెపిలో చేరారని ఆయన నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. రామరాజు చేరికతో బిజెపి నల్లగొండ పార్లమెంట్ పరిధిలో రాజకీయంగా, ఓట్ల పరంగా అదనపు బలం చేకూరే అవకాశాలు లేకపోలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కువగా యాదవ సామాజిక వర్గం ఓట్లు ఉండడంతో ఆయన బిజెపిలో చేరిన తరువాత ఆ పార్టీ ఘననీయంగా ఓట్లు సాధిస్తుందని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. మొదట కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకున్నప్పటికీ నల్లగొండ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అనుచరగణమే పెద్ద ఎత్తున ఉండడంతో తాను మరోసారి ఆలోచించి బిజెపిలోకి వెళ్లాలని నిర్ణయించకున్నాడు. మంగళవారం నల్లగొండ నుండి హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున అనుచరగణంతో వెళ్లి బిజెపిలో చేరనున్నారు.

# దివ్యాంగులు సాక్ష్యం యాప్ ద్వారా హోమ్ ఓటింగ్‌కు ధరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన






నల్గొండ జిల్లా బ్యూరో

లోక్‌సభ ఎన్నికలలో పోలింగ్ కేంద్రానికి రాలేని దివ్యాంగుల సాక్ష్యం యాప్ ద్వారా ఆన్లైన్లో హోమ్ ఓటింగ్‌కు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. 85 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం హోమ్ ఓటింగ్ విధానం కల్పించినట్లుగానే పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని దివ్యాంగులు హోమ్ ఓటింగ్ సదుపాయాన్ని కల్పించిందని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. పోలింగ్ కేంద్రానికి రాలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు సాక్షం యాప్ ద్వారా అలాగే ఫారం -12డి లో హోమ్ ఓటింగ్‌కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 45 శాతానికి మించి వికలత్వం ఉన్న దివ్యాంగులు పోలింగ్ కేంద్రానికి రాలేని పరిస్థితులలో హోమ్ ఓటింగ్ విధానానికి సాక్ష్యం యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఐసిడిఎస్ పిడి సక్కుబాయి, ట్రాన్స్ జెండర్స్ నాయకురాలు నందిని, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న అనితారామచంద్రన్

వివరాలు 8లో

# డిఎస్పీకి వినతి పత్రము ఇచ్చిన కట్టెల శివ కుమార్




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : చర్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలు కనపడకుండా 15 ఫీట్ల గోడను అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. అట్టి నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని నల్గొండ జిల్లా డిఎస్పి శివరాం రెడ్డిని కలిసి వినతి పత్రం అందించిన ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల కనిపించకుండా గోడ నిర్మాణం చేపట్టడం చాలా దారుణం అని తెలియజేసి వెంటనే గ్రామ ప్రజల అంబేద్కర్ మహనీయుల విలువలు దిగజారే విధంగా చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ ప్రజలు ఏర్పుల శేఖర్ బొజ్జరాజు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేస్తున్న చైర్మన్ రాంరెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన పీఏసీఎస్ రిటైర్డ్ ఉద్యోగి పిలుపు భార్య ఇటీవల మరణించింది. బాధిత కుటుంబాన్ని సోమవారం పీఏసీఎస్ యాదగిరిగుట్ట చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. సిరిగిరి విద్యాసాగర్, కవిడే మహేందర్, ఎల్లయ్య తదితరులు వెంట ఉన్నారు.

# కొండపైన షాపుల ముందు వస్తువుల ధరల పట్టిక బోర్డు ఏర్పాటు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారి దేవాలయానికి వచ్చే భక్తులు కొండపైన స్వామివారి మొక్కులు చెల్లించుకొనుటకు భక్తులు కొనుగోలు చేసే కొబ్బరికాయలు, తులసి మాలలు, పూలదండలు నిర్ణీత ధరల పట్టిక ప్రకారం విక్రయాలు జరపాలని ఆలయ ఈవో భాస్కరరావు సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. సోమవారం దేవస్థానం ఉన్నత అధికారులు, వర్తక సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి నిత్యం వచ్చే భక్తులకు కొండపైన విక్రయించే వస్తువుల ధర రేట్ల పట్టికను షాపుల ముంగట ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఒకవేళ ధరల పట్టికకు విరుద్ధంగా అధిక ధరలకు అమ్మిన యెడల తగు చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.





## సాగర్ నీటితో గ్రామాల్లో చెరవులు నింపాలని

# ఎమ్ఎస్ఎఫ్ ఆద్వర్యంలో ధర్నా




నడిగూడెం,మేజర్‌న్యూస్:సాగర్ ఎడమ కాల్వ నీటి ని నిర్బంధంగా పాలేరుకు మాత్రమే తరలించడం సరైంది కాదని మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా కో కన్వీనర్ పందిటి నవీన్ అన్నారు.సోమవారం మండల కేంద్రం లో ఎంఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో తాగు నీటి ఎద్దడి నివారించాలని ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాగ్రామాల్లో ప్రజలు నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని చెరవులు నింపాలని కోరారు.నీరు అందించని పక్షంలో ఆందోళనలు ఉదృతం చేస్తామన్నారు.

# బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డు నల్లగొండ జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యుడిగా ఎన్నిక




దేవరకొండ మేజర్ న్యూస్ః ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడం కోసం కృషి చేస్తున్న జాతీయ స్థాయి సంస్థ అయిన బహుజన సాహిత్య అకాడమీ సంస్థను విస్తరింపజేసే దిశలో భాగంగా నల్గొండ జిల్లా అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్‌గా డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్‌ని నియమిస్తూ బీఎస్ఏ నేషనల్ ప్రెసిడెంట్ నల్లా రాధాకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. ఇట్టి పత్రం లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సంబంధిత కల్చరల్ డిపార్మెంట్ ఆఫీసర్‌కి అందించారు. సెలక్షన్ కమిటీ మెంబర్‌గా ఎన్నిక చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి సామాజిక ఉద్యమకారులు, సామాజికవేత్తలు, మహనీయుల ఆశల కోసం పనిచేసేవారిని వివిధ రంగాలలో ప్రజల కోసం సేవ చేసేటటువంటి నైపుణ్యత సమాజ బాధ్యత కలిగినటువంటి వారిని గుర్తించి అవార్డులను ఎన్నిక చేస్తామని తెలిపారు.

# బీఆర్‌యస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని 30, 41వ వార్డులకు చెందిన 80 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువకులు నల్గొండ పట్టణంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముందు కౌన్సిలర్ కేసానీ వేణుగోపాల్ రెడ్డి వార్డు నుంచి మంత్రి క్యాంపు కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరీ రమేష్,యువజన కాంగ్రెస్ నల్గొండ అసెంబ్లీ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బాబా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నాగార్జున గౌడ్, మహేష్ అలియాస్ కోటి, వెంకటేష్,శరత్,గురువేందర్, హనీఫ్,సంకీర్తన్ రెడ్డి, అరుణ్,అఖిల్,వినీత్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారెంటీల పేరిట గారడీ చేసిన కాంగ్రెస్

## – క్యామ మల్లేష్



భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు "ఆరు గ్యారంటీల"పేరుతో మోసం చేసి అదికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను తుక్కులో తొక్కి ప్రజలను మోసం చేసినది అని భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు.ఈ సందర్భంగా క్యామ మల్లేష్ మాటలాడుతు తెలంగాణకు తీరని అన్యాం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడొచ్చి న్యాయ్ అంటే నమ్మేదేవరు అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా న్యాయ్ పేరిట నయా నాటకానికి కాంగ్రెస్ తెరతీసినదని అన్నారు.కాంగ్రెస్ పార్టీని నమ్మి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే,నాలుగు నెలలుగా తెలంగాణ ప్రజలను నయవంచన చేస్తుంది అని అన్నారు.ఆసత్యాలతో అధికారంలోకి వచ్చి అన్నదాతలను ఆత్మహత్యలకు ఊసిగొల్పుతుందని అన్నారు.చేనేత అన్నల బలస్మరణాలను కారణం అవుతుందని తెల్పారు.తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆర చేతిలో వైకుంఠం చూపిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు పంట నష్టపోతున్నా,రైతులకు రైతు బందుగాని,రైతు బీమాగాని,రైతు రుణమాఫీ గాని చేయడంలేదని అన్నారు.75 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తీరనీ అన్యాయం జరిగినదని తెల్పారు.కాంగ్రెస్ పార్టీ కులగణన పేరిట కోత్తపల్లవికి ఓట్లు రాలవు అని అన్నారు.చేతి గుర్తుపై ఓటు వేస్తే కాంగ్రెస్ పార్టీ చేతిలేత్తి వేయడం ఖాయం అని అన్నారు.సకల రంగాలను సంక్షోభంలో నెట్టిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు తగిన భూద్ధి చెప్పుతారని అన్నారు.అందరికి న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

# ఆపదలో రక్షణ పీఎం సురక్ష భీమా యోజన

## లబ్ధిదారులకు రెండు లక్షల చెక్కు పంపిణీ చేసిన జిల్లా ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ జ్యోతిలక్ష్మీ




నేరేడుచర్ల మేజర్ న్యూస్ః ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకం ద్వారా ప్రతి ఏడాదికి కేవలం 20 రూపాయలు చెల్లించి రెండు లక్షల ప్రమాద భీమా పొందవచ్చని పాలసీదారుడు అనుకోకుండా ఏదైనా ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబానికి రక్షణగా పీఎం సురక్ష భీమా యోజన పథకం అండగా ఉంటుందని ఎస్బీఐ రిజినల్ మేనేజర్ కోయ జ్యోతిలక్ష్మీ అన్నారు. నేరేడుచర్ల ఎస్బీఐ శాఖను ఆమె సోమవారం పరిశీలించారు. అనంతరం పీఎం సురక్ష భీమా యోజన పాలసీ దారుడు దిర్చించర్ల గ్రామానికి చెందిన దాసరి సైదులు ఇటీవల ప్రమాదానికి గురై మృతి చెందగా నామిని లబ్దిదారు దాసరి రామనరసమ్మకు రెండు లక్షల విలువైన చెక్కును అందించారు. ప్రతి ఏడాది కేవలం వెయ్యి రూపాయల వార్షిక ప్రీమియంతో 20లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పిస్తుందని ఖాతాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని రీజినల్ మేనేజర్ జ్యోతిలక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఎం. ఫణి కుమార్, సీఎం క్రెడిట్ నరసింహులు, బ్యాంక్ స్టాఫ్, అంజిరెడ్డి, శివప్రసాద్, మాధవి, వెంకటరత్నం, సంపత్ కుమార్, రాచకొండ రామన్న, నాగండ్ల నరసింహారావు, నటరాజ్, పాల్వాయి గోపాల కృష్ణ, చారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డలు అదృశ్యం

## ఆచూకీ తెలిసినవారు తెలియజేయగలరు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన అన్నెపురి మనీషా తన కూతురు అన్నెపురి బృహితలు అదృశ్యమైనట్లు ఎస్ఐ జూకురు సైదులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన తల్లి కూతుర్లు కనిపించడం లేదని తల్లి మనీషా (21) కూతురు బృహిత ( 3) లు గల వీరు గత కొన్ని రోజుల నుండి కనిపించడం లేదని ఉమెన్, చైల్డ్ మిస్సింగ్ కేసు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 8688423767, 8247606360 ఈ నెంబర్లకు సమాచారం అందించి సహకరించగలరని కోరారు.

## మున్సిపల్ కమీషనర్

## రామానుజుల రెడ్డి చేతుల మీదగా

# “కాల సూచిక ”విడుదల



భువనగిరి మేజర్‌న్యూస్ః ఈనెల 9వ తేదిన ఉగాది పండుగను పురష్కరించుకుని ఆచార్య ప్రభోదనంద యేగిశ్వరులు స్దాపించిన త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక-ప్రభోద సేవా సమితి ద్వార ప్రచురితమైన త్రైత శకం 46వ సంవత్సరసు ఉగాది తులుగు(కాల సూచిక) క్యాలెండర్లను భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామానుజుల రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించడమైనది.ఈ కార్యక్రమములో సభ్యులు దేవేంద్ర,లతా,ధనలక్ష్మీ,రేఖా,ప్రసాద్,మున్సిపాల్ స్టాప్ మేనేజర్ సునీతచ,టిపిఓ కృష్ణవేణీ,ఆర్ఐ శ్రీనివాస్,రాజయ్య,రాజేందర్,రాధా,తులసి,వసంత తదితరులు పాల్గోన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు

# యుగాది శుభాకాంక్షలు



## ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే పద్మావతి శ్రీ క్రోధి నామ సంవత్సర యుగాది శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలు శాంతియుతంగా వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు.

# చిన్నారులపై ఉపాధ్యాయుని

# లైంగిక వేధింపులు

గుండాల మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అండం మాధవరెడ్డి కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రతిరోజు విద్యార్థులతో కలిసి మెలిసి బాలికలతో అతివినయంగా ప్రవర్తిస్తూ అడపాదడపా పిల్లలకు డబ్బులు అందిస్తూ రకరకాలుగా శరీరీ భాగాలను టచ్ చేస్తూ ఇటీవల ఒంటిపూడ బడి నడుస్తుండగా సోమవారం ఉదయం పాఠశాల నుండి బాలికలు ఆలస్యంగా ఇంటికి రావడంతో తల్లిదండ్రులు పిల్లలను మీకు ఎందుకు లేయి అయింది అని ఆరా తీయగా పాఠశాలలో జరిగిన విషయాలు తల్లిదండ్రులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై యాకన్న తెలిపిన వివరణ ప్రకారం గుండాల ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులను ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ బాలికల తల్లిదండ్రులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొ

# ఇఫ్తార్ విందులు

# స్నేహభావానికి ప్రతీకలు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఇఫ్తార్ విందులు స్నేహభావానికి ప్రతీకలు అని టీపీసీసీ నాయకుడు సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. 27వ వార్డు కౌన్సిలర్ షాబుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఖాజా, చల్లా కొండల్ రెడ్డి, కౌన్సిలర్ గందం యాదగిరి, బాజాన్, బాగ్దాద్ పాల్గొన్నారు.

# త్రాగు నీటిని

# పొదుపుగా వాడాలి

## మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఫ్లో మీటర్ పరిశీలిన

## వార్డుల్లో సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టండి

## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్



చివ్వెంల మేజర్ న్యూస్ః వేసవి దృష్ట్యా పట్టణ ప్రజలకు శుద్ధి త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సూర్యాపేట పట్టణానికి 24 ఎంఎల్‌టి త్రాగు నీరు అందిస్తున్నామని అలాగే మున్సిపాలిటీలో విలీనమైన జిపిలతో పాటు అన్ని వార్డులలో ఎక్కడా కూడా నీటి ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవే క్షణ ఉండాలని సూచించారు. శాంతినగర్‌లోని మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అలాగే ఫ్లో మీటర్‌ను పరిశీలించారు. వేసవి దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకునేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఈఈ కృష్ణ ప్రసాద్, ఎం.బి. ఈ.ఈ. అరుణాకర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి

చివ్వెంల మేజర్ న్యూస్ః మార్చి 23న సూర్యాపేట జిల్లాలోని జర్నలిస్టులను కించపరుస్తూ ఐఎంఎం చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ బుధవారం జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఐక్య కార్యాచరణ సమితి నిర్ణయించింది. 7 ఏప్రిల్ నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమక్షంలో ఐఎంఏ ప్రతినిదులుగతా వచ్చిన డా రామ్మూర్తి, డా. శ్రీనివాస్ రెడ్డి, డా. డి. ఆనంద్, జర్నలిస్టులు ప్రతినిధులు కలిసిన సందర్భంలో విలేకరుల పట్ల అసత్య ఆరోపణలు చేసిన తీరును తప్పుగా అంగీకరిస్తూ ఐఎంఏ కమిటీ ఆధ్వర్యంలో క్షమాపణ కోరుతూ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రకటణ చేస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పిన తీరు యదార్ధం. మాట తప్పడంతో తయ కార్యాచరణను జర్నలిస్టులు ఐక్యవేదిక కొనసాగించాలని నిర్ణయించారు. జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# యువత చదువుతో పాటు

# క్రీడలలోనూ రాణించాలి

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను

## ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్





కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః కొండమల్లేపల్లి మండల కేంద్ర ంలోని దేవరకొండ రోడ్డు పక్కన తహశీల్దార్ కార్యాలయం సమీపంలో తెలంగాణ క్రీడ ప్రాంగణం నందు రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం టోర్నమెంట్ టీం వారు ఎమ్మెల్యేను పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి రమావత్ జగన్ నాయక్, మాజీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ జానీ, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నల్గొండ

# జిల్లా అధ్యక్షుడిగా తోకల రమేష్



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వాలువాయి ఉషాకిరణ్ చేతుల మీదుగా నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా తోకల రమేష్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులక్రితం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు.

సూర్య



# ఘనంగా ఉగాది వేడుకలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సోమవారము తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయమైన దుస్తులను ధరించి తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగను తెలుగు సంస్కృతి సాంప్రదాయం ప్రతిబింబించే విధంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా షడ్రుచులతో ఉగాది పచ్చడి, భక్షాలను తయారుచేసి అందరూ పంచుకొని ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు, డైరెక్టర్ వంగూరి స్వాతి, ప్రిన్సిపల్ విశ్వనాథం విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

### నల్లగొండ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి

# జాతీయస్థాయిలో ఉత్తమ సహకార బ్యాంకు అధ్యక్షుడిగా అవార్డు




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి సహకార రంగంలో చేసిన కృషికి గాను భారతదేశంలోని 500 మంది సహకార బ్యాంకు చైర్మన్‌లలో ఉత్తమ అధ్యక్షునిగా అవార్డు అందించిన ఇంటలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారు ఇంటలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ న్యూఢిల్లీ వారు అన్ని రంగాలలో మాదిరిగా సహకార రంగంలో కూడా ఉత్తమ సేవలను అందించిన అధ్యక్షులకు నామినేషన్ తీసుకోగా అందులో నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి భారతదేశంలోని సహకార బ్యాంకులలో సుమారు 500 మంది సహకార బ్యాంకు చైర్మన్‌లలో సహకార రైతాంగానికి అందించిన ఉత్తమ సేవలకు గాను ఇంటలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ న్యూఢిల్లీ ద్వారా ఉత్తమ అధ్యక్షునిగా కేవలం ఆరుగురిని మాత్రమే ఎంపిక చేసి దానిలో ఒకరైన నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి సోమవారం న్యూఢిల్లీలోని నేషనల్ సెమినార్ ఫర్ ఇండివిడ్ కాంట్రిబ్యూషన్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు ప్రజెంటేషన్ సరిమనిలో ఏప్రిల్ 8వ తేదీన న్యూఢిల్లీలో ఉత్తమ సహకార సంఘం అధ్యక్షునిగా అవార్డు ప్రధాన ఉత్సవం చేశారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ ఈ అవార్డు రావడానికి సహకరించిన బ్యాంకు వైస్ చైర్మన్ ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులకు నల్లగొండ జిల్లా రైతాంగానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులకు, బ్యాంకు సిబ్బందికి తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలు

మునగాల,మేజర్‌న్యూస్:ఇఫ్తార్ విందులు మత సామరాస్యానికి ,సోదర భావానికి ప్రతీకలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రవి అన్నారు.మండలం లోని బరాఖత్ గూడేం మసీదు లో రంజాన సంధర్భంగా ఉప వాస దీక్షకులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మాట్లాడారు.ముస్లిం సోదరులకు రంజాన్ పర్వ దిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం లో ఇమాం వలీ,యూసఫ్ పాషా,జానీ,రషీదు,షరీఫ్,షఫీ వల్లి ,అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటిని నిర్బంధంగా తరలించడం సరికాదు

### సిపిఎం మండల కార్యదర్శి బెల్లం కొండ



నడిగూడెం, మేజర్న్యూస్ సాగర్ నీటిని ఎడమ కాలువ ద్వారా నిర్బంధంగా పాలేరు రిజర్వాయర్ కు నీటిని తరలించడం సరి అయింది కాదని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు.ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలేరు తో పాటు జిల్లాలోని అన్ని మేజర్ల ద్వారా చెరువులు, కుంటలు నింపి ప్రజలకు తాగునీరమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నడూ లేని విధంగా సాగరాయకట్టునా నాయకట్టు గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి తాగునీటికి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. లిఫ్టుల ద్వారా మేజర్ల ద్వారా చెరువులను వెంటనే నింపాలని ఆయన అన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో





పెద్ద సూరారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, కాలువలోని పూడికతీత పనులు, చిన్న సూరారం గ్రామంలోని నర్సరీ, ధాన్యం కొనుగోలు కేంద్రములను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి సందర్శించి ధాన్యం కొనుగోలు, రవాణా, రికార్డ్స్ పరిశీలించి కేంద్ర నిర్వాహకులకు కొనుగోలు, రవాణా విషయంలో రైతులకు ఇబ్బంది కలుగకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, సూచనలు చేసినారు. ఇట్టి గ్రామాల్లో పూడిక తీయు ఉపాధి కూలీలతో చర్చించి పని జరిగే ప్రాంతాన్ని పరిశీలించి కనీస వేతన రేట్ పొందే విధముగా, నాణ్యమైన ఉపాధి పని చేయుటకు తగు సూచనలు చేసినారు. అలాగే చిన్న సూరారం గ్రామంలో నర్సరీని పరిశీలించి నర్సరీ నిర్వహకులకు తగు సూచనలు చేసినారు. ఇట్టి పర్యటనలో ఏపిఎం, ఏపిఓ,నల్లగొండ, ఇతరులు పాల్గొన్నారు.

# మహిళలు ధైర్యంగా అన్ని రంగాల్లో రాణించాలి

నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ః మహిళలు అన్ని రంగాల లో ధైర్యంగా రాణించాలని ఆర్యన్స్ యోగ అండ్ ఫిట్‌నెస్ సెంటర్ యోగ గురుజీ సంధ్య అన్నారు. ఫన్ డే కార్యక్రమాన్ని స్థానిక పంచ తత్వ పార్కులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిది సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల వరకు ఉన్న మహిళలకు నిర్వహించిన ఫడ్ డే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ అమ్మ ఆరోగ్యం అంటే ఇంట్లో ఉన్న మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ ఇల్లంతా ఆరోగ్యంగా ఉంటుందని అందుకోసం ప్రతి ఒక్కరు యోగా అలవర్చుకొని ఆ కుటుంబాన్ని




ఆనందంగా ఆరోగ్యంగా గడపాలని అన్నారు. ఈ సందర్భంగా యోగాలో శిక్షణ పొంది బాగా బరువు తగ్గిన వారికి చౌక్కారావు మాధవి బహుమతులు అందజేశారు. అనంతరం మహిళలు చిన్నా పెద్ద, తారతమ్యం లేకుండా జారుడుబండ, ఉయ్యాల ఊగడం, మరికొన్ని క్రీడలు ఆడి అనందంగా గడిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం



నేరుడుచర్ల మేజర్ న్యూస్ః లయన్ల్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నేరేడుచర్ల ప్రాథమిక హె ల్త్ సెంటలర్ నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పిహెచ్సి డాక్టర్ నాగిని, సిహెచ్ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి ఆరోగ్య నియమాలు పాటిస్తూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. డాక్టర్ నాగిని మాట్లాడుతూ సమాజంలో ప్రతి వ్యక్తి జీవనశైలిలో వస్తున్న మార్పులను గమనిస్తూ మంచి అలవాట్లను పాటిస్తే వ్యాధుల నుండి రక్షించబడతారని తెలియజేశారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అను నానుడి ప్రకారం ప్రతి వ్యక్తి ఆరోగ్య నియమాలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులందరూ డాక్టర్ నాగినికి ఆరోగ్య సూత్రాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్ సుమారు 800 రూపాయల విలువైన రెండు శానిటైజర్ బాటిల్స్‌ను డాక్టర్ నాగినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్‌లో ఉన్న రోగులకు హాస్పిటల్స్ సిబ్బందికి అరటిపండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ కర్రీ సూర్యనారాయణ రెడ్డి క్లబ్ సభ్యులు మాతంగి సైదులు శ్రీనివాస్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

తిరుమలగిరిసాగర్ మేజర్ న్యూస్ః మండలంలోని చింతలపాలెం గ్రామంలో 6 కిలో మీటర్ల దూరంలో ఉన్న పెద్ద చెరువు దగ్గర మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలలకు పల్లె దావఖాన నుంచి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్టెఫీ, ఏఎన్ఎం ప్రమీల, ఆశా వర్కర్లు, గ్రామ ఫీల్డ్ ఆఫీసర్ , గ్రామ పెద్దలు, ఉపాధి హామీ సీనియర్ మెట్లు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



# కప్రాయపల్లిలో బిజెపి నూతన బూత్ కమిటీలు ఎన్నిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లాఅధ్యక్షులు పాశం భాస్కర్ ఆదేశాల మేరకు సోమవారము మండల పరిధిలోని కప్రాయపల్లి గ్రామంలో నూతన బూత్ కమిటీలను మండల అధ్యక్షులు జి.రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి బైరు వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, మక్తాల వెంకటస్వామి సమక్షంలో ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గంగాదేవి జంగయ్య, గోడల జగదీశ్వర్ ,ఉపాధ్యక్షులుగా గంగాదేవి లక్ష్మీనరసింహ, మతాల రాము గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా మక్తాల వెంకటేష్, కొంతం కౌశిక్ గౌడ్ ,కార్యదర్శులుగా ముక్తాల శశిధర్, కొంతం కుమార్ గౌడ్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొంతం వినయ్, గంగాదేవి విజయ్, గంగదేవి లక్ష్మణ్, మక్తాల లంబోధర్, మేకల లింగస్వామి, గోడల విజయ్, శివప్రసాద్, బొమ్మగొని శ్రీకాంత్, గంగదేవి సుభాష్, రమావత్ రాకేష్, కొంతం శివ, కొంతం సాయిరాం, పడమటి హరీష్, కొంతం వంశీ, మునుకుంట్ల వంశీ, శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

## ఆర్డీవో వేణుమాధవ్





నూతనకల్, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆర్డిఓ వేణుమాధవ్ సూచించారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గుండ్ల సింగారం, చిల్పకుంట్ల (పిఎసిఎస్) గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, తేమ శాతం 17 మించకుండా ఆరబెట్టిన నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడి ధాన్యం తేమ శాతాన్ని మిషన్ ద్వారా పరిశీలించి చూశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తార్పాలిన్లు, షేడ్ నెట్లు, తాగునీరు, మ్యాచర్ మిషన్లు, క్లీనింగ్ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు.కొనుగోలు చేసిన వెంటనే ఓపిఎంఎస్‌లో రైతుల వివరాలను నమోదు చేసి రైతుల అకౌంట్లో నగదు జమ అయ్యేటట్లుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామంలోని మమత బిన్నీ రైస్ మిల్ ను తనిఖీ చేసి సీఎంఆర్ దాన్యమును వెంటనే ఎఫ్‌సిఐకి తరలించాలని మిల్లు యజమానికి సూచించారు.ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, వ్యవసాయ అధికారి మురళి బాబు,ఏపిఎం కరుణాకర్, ఏఈఓ జానయ్య, ఆర్ ఐ ప్రసాద్, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : బిజెపి పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ అన్నారు. సోమవారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు జి .రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ గ్రామాల బూత్ అధ్యక్షుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ బూతు స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ,భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగస్వామి, తండ రమేష్, మేకల చొక్కా రెడ్డి, గంజి బసవలింగం ,పల్లె కాడి బసవయ్య,నోముల గణేష్, మండల ఉపాధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు ,కార్యదర్శులు, మండల నాయకులు, వివిధ గ్రామాల బూతు అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు

## అమావాస్య సందర్భంగా పోటెత్తిన భక్తులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారము అమావాస్య సందర్భంగా భక్తులు శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త, గోడకండ్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దెల కృష్ణ అమావాస్య సందర్భంగా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మల్లోజ్ ప్రశాంత్ కుటుంబ సభ్యులు, మొగిలి కిషన్ తదితరులు ఉన్నారు.

# ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డిని కలిసిన అప్పారావు

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని కాపుగల్లు గ్రామ అధ్యక్షుడు దొంతగాని అప్పారావు గౌడ్ నల్లగొండలో మర్యాద పూర్వకంగా కలిశారు. కృష్ణారెడ్డికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.



# గణపవరం ఊరచెరువు ఆక్రమణ

## మత్స్య కార్మికుల ఆందోళన







కోదాడ, మేజర్ న్యూస్ : గణపవరం ఊర చెరువు ఆక్రమణకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ మత్స్య కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నెం. 309లో సుమారు 100 ఎకరాల విస్తీర్ణములో గణపవరం చెరువు ఉన్నది. ప్రస్తుతం సుమారు 20 ఎకరాల మేర ఆక్రమణకు గురైందని మత్స్యకార్మికులు వాపోయారు. చెరువును ఆనుకొనిఉన్న భూముల రైతులతో పాటు మరికొంత మంది దర్జాగా మట్టి పోసి చదును చేసి చెరువు భూమిని ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. చెరువు మట్టిని రైతులు తోలుకోవచ్చని అధికారులు చెప్తుండడం వలన కొంత మంది చెరువు మట్టిని తోలుకెళ్తుండడం వలన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయన్నారు. ఈ గుంతలు ఏర్పడడం వలన చేపల వేటకు వచ్చే మత్స్యకారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి వారు చెరువు భూమిని కబ్జా చేసుకుంటూ పోతే తమ జీవనోపాధిపై ప్రభావం ఉంటుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకొని చెరువును కాపాడాలని కోరుతున్నారు.

# ప్రచారాన్ని ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు బానోత్ శత్రునాయక్

తుర్కపల్లి మేజర్ న్యూస్ః తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్ది బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రచారాన్ని ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు బానోత్ శత్రునాయక్ ముఖ్య అతితిగా జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ 11 జరిగే జిల్లాస్థాయి మీటింగ్‌కు ప్రతి బూతు నుండి 10 మంది ముఖ్యకార్యకర్తలు హాజరు కావాలన్నారు. ప్రచారంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చెబుతూ ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ యాదవ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు బీనారం కనకయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ బచ్చలి గోపి, కార్యవర్గ సభ్యులు జక్కుల నర్సింలు, ఓబిసి మండల ఉప అధ్యక్షుడు నాయగపల్లి భిక్షపతి, కిసాన్ మోర్చ ఉప అధ్యక్షులు నాగయపల్లి శంకర్, బూత్ అధ్యక్షులు బీనరపు నర్సింలు, చికోటి కనకయ్య, నగపూరి శోబన్ బాబు, బోళ్ల జంగిరి, నాయకులు కుంభం సాయి, శ్యగ నర్సిములు, బచ్చలి నరేష్, మల్లపు నరేష్, జక్కుల ప్రశాంత్ పాల్గొన్నారు.



సూర్య



# ఘనంగా చలివేంద్రాలు ప్రారంభం



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద సాయి శ్రీ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం బాట సారుల కోసం వేసవి కాలంలో దప్పిక తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయం అన్నారు. సాయి శ్రీ కన్సల్టెన్సీ ప్రోప్రైటర్ మొరిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా సాయి శ్రీ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే వారి దప్పిక బాటసారుల దప్పిక తీరుస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి .సమద్. సాయి శ్రీ కన్సల్టి ప్రోప్రైటర్ నాగేశ్వరరావు డాక్యుమెంట్ రైటర్స్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** వేసవికాలం దుష్ట ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రము ఏర్పాటు



చేశారు. విక్రమ్ సింగ్ రాజు పురోహితు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుందేల శ్రీశైలం యాదవ్, బబ్లు, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ''కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు'' అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘఢ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ''ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని'' కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలుపుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలా లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

*''జన గణ మన అధినాయక జయహే!*
*భారత భాగ్యవిధాతా!*
*పంజాబు సింధు, గుజరాత, మరాఠా*
*ద్రావిడ, ఉత్కళ, వంగ!*
*వింధ్య, హిమాచల, యమునా గంగ*
*ఉచ్చల జలధితరంగ!''...*

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృతిక ముఖచిత్రాన్ని హృద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందడు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ''ప్రతిజ్ఞ'' చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. ''ఒకే దేశం.. ఒకే భాష'' అంటూ బీజేపీ అధ్యక్షుడు, హౌం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది.

''హిందీ దివస్'' సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని ''భారత యూనియన్''గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు ''ఒకే దేశం ఒకే భాష'' అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము పుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!?

అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంస్కృతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ నోరు మెదపకపోవడం విచారకరం.

రాజ్యాంగంలో పేర్కొన్నట్టు ప్రజలు ప్రధానంగా మాట్లాడే 22 అధికార భాషల్లో హిందీ కూడా ఒకటన్న విషయాన్ని మరుగునపెట్టి.. హిందీ ఒక్కటే జాతీయ భాష అన్న అబద్ధాన్ని నెత్తిన పెట్టుకుని ఊరేగజూస్తున్న పరివారానికి అడ్డుకట్ట వేయకపోతే జరుగబోయేది సాంస్కృతిక విధ్వంసమే. అది చరిత్రనే కాదు, భవిష్యత్తునూ మంటగలుపుతుంది. ఇది అమిత్‌షా బృందానికి తెలియనిదేమీ కాదు. తెలిసీ ఎందుకు చేస్తున్నారంటే.. వారికి కావల్సింది కూడా అదే కాబట్టి. మౌలికంగానే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లది భారతీయ సాంస్కృతిక వైవిధ్యానికీ, చారిత్రక నేపథ్యానికీ, భిన్న జాతుల, మతాల సహజీవన సౌభ్రాతృత్వానికీ విరుద్ధమైన భావజాలం. భారత రాజ్యాంగానికీ, దాని లౌకిక స్ఫూర్తికీ వ్యతిరేకమైన రాజకీయ సిద్ధాంతం. కాబట్టి ఆ సిద్ధాంతాల ప్రాతిపదికనే అవి పాలన సాగిస్తున్నాయి. కానీ వాస్తవమేమిటంటే.. వారు ప్రతిపాదిస్తున్న హిందీ, హిందూ, హిందుత్వాలకు భిన్నమైనదీ, ఉన్నతమైనదీ, విస్తృతమైనదీ ఈ దేశం. ''భిన్నత్వంలో ఏకత్వమ''నే భారతదేశ విశిష్టతనూ, ప్రత్యేకతనూ మరిచి, హిందీ మాత్రమే ఈ దేశాన్ని ఏకం చేయగలదనడం ముమ్మాటికీ తప్పుడు అభిప్రాయం. అయినా అధికారం చేతిలో ఉంది కదా అని బలవంతంగా రుద్దితే అది భాషాపరమైన యుద్ధాలకు దారితీసి దేశ సమైక్యతకూ, సమగ్రతకూ ముప్పు తెస్తుందే తప్ప ఐక్యత ఎలా సాధిస్తుంది..!? ఇది ఒకే దేశం, ఒకే జాతి, ఒకే సంస్కృతి, ఒకే ఎన్నిక అనే ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంలోంచి పుట్టుకొచ్చిన కుతంత్రం. ఈ కుతంత్రాలను గ్రహించి ఎండగట్టడం ద్వారా మాత్రమే ఈ దేశ ఐక్యత కాపాడుకోగలం.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ ''మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు ''చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని'' హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె ''మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు'' అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం ''మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది. కాబట్టే గణేశుడికి ఏనుగు తలను అద్భుతంగా అతికించడం జరిగింది'' అని పబ్లిక్‌గా ప్రవచించారు. ఒక ప్రజాస్వామ్య దేశపు ప్రధాని ఇంత అశాస్త్రీయతను ప్రచారం చేయడాన్ని చూసి ప్రపంచమే విస్తుపోయింది. అయినా బీజేపీ మోడీనే వెనకేసుకు వచ్చింది. ఆ బాటనే నడుస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానే అలా మాట్లాడటం చూసి ప్రజ్ఞాసింగ్ లాంటి వారు మరింతగా రెచ్చిపోతున్నారు. పచ్చి అబద్ధాలను, మూఢనమ్మకాలను ప్రచారంలో పెడుతున్నారు.

మూఢత్వాన్ని నమ్మడం మూర్ఖత్వం. మూఢత్వాన్ని ప్రచారం చేయడం నేరం. నేరస్వభావులు మాత్రమే ఈ పని చేస్తారు. ప్రజలను మూఢత్వంలో ముంచి మత మనుగడ సాగించుకునేందుకు ఆరాటపడతారు. ఇప్పుడు కమలనాథులు ఆపనే చేస్తున్నారు. అబద్ధాలతో, అభూత కల్పనలతో, అశాస్త్రీయతతో ప్రజలను మభ్యపెట్టి, మాయచేసి, ఆశపెట్టి, భయపెట్టి తమ వెనకాల సమీకరించుకుంటున్నారు. అలా సమీకరించుకున్న జనాన్ని ఓట్లుగా మార్చుకుని రాజ్యమేలుతున్నారు. పాలకులు ఎవరైనా హేతుబద్ధ భావజాలాన్ని ప్రచారం చేయాలని రాజ్యాంగం నిర్దేశిస్తున్నా, మూఢ నమ్మకాలను ప్రచార చేయడం నేరమని చట్టం స్పష్టం చేస్తున్నా మోడీ నుంచి ప్రజ్ఞాసింగ్ వరకు కమలనాథులంతా ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే ప్రజల దృష్టిని, ఆలోచనలనూ ప్రక్కదారి పట్టించేందుకు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రయివేట్, విదేశీ బహుళజాతి సంస్థల చేతుల్లో పెడుతున్న కారణంగా నేడు ప్రజలలో ఆకలి, అశాంతి పెరిగిపోతున్నాయి. ప్రజల ఆలోచనలను ఆవైపు నుంచి మళ్లించకుంటే వాళ్ళు తిరగబడడం ఖాయం. అప్పుడు మొదటికే మోసమొస్తుంది.

# చర్లపల్లిలో మహనీయులు విగ్రహాలు ముసుకు తొలగిచాలి

## కట్టెల శివ కుమార్





నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మహనీయుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహాలు కనిపించకుండా అక్రమ గోడ నిర్మాణాన్ని ఎత్తివేయాలని తెలియజేస్తూ నల్గొండ జిల్లా అంబేద్కర్ భవన్ నందు నిర్వహించిన ప్రెస్మీట్లో గత మూడు సంవత్సరాల క్రితం చర్లపల్లి గ్రామం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ చర్లపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కుల దుర అహంకారంతో పొద్దు పొద్దున్నే అంబేద్కర్ జగ్జీవన్ రామ్‌ల ముఖం మేము చూడాలా వాటిని తీసివేయాలని జిల్లా కలెక్టర్‌ని కలవడం జరిగింది. కలెక్టర్ ఒప్పుకోకపోవడంతో బొడ్రాయి అనే సాకుతో బొడ్రాయి నిర్మాణం చేసి మహనీయుల విగ్రహాలు కనిపించకుండా 15 ఫీట్ల ఎత్తున అక్రమ కూడా నిర్మాణం చేయటానికి రెండు పిల్లర్లు వేయడం ఇది దుర్మార్గమైన చర్య అని వెంటనే అక్రమంగా నిర్వహించే గోడని నిర్మాణాన్ని ఆపివేయాలని మహనీయుల విగ్రహం కనిపించకుండా కుట్రపన్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రస్టీ కేసులు నమోదు చేయాలని తెలియజేసి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి జిల్లా డిఎస్పీ కలెక్టర్‌ని మాట్లాడారు. అక్రమ నిర్మాణాలు ఆపనీడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులముల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల జగన్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు రేఖల సైదులు, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, టిఆర్ఎస్వి నాయకులు తెలంగాణ సోషలిస్టు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్ల ప్రసాద్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ దళిత సంఘం అధ్యక్షులు పెరిక అంజయ్య, స్వేరోస్ జిల్లా నాయకులు స్వేరోస్ జిల్లా నాయకులు బొజ్జ పాండు వేణు, చర్లపల్లి గ్రామ నివాసులు ఏర్పుల శేఖర్ బొజ్జరాజు, కట్టెల కుమార్ సుధీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు త్వరితగతిన పూర్తిచేయాలి

## అడిషినల్ కలెక్టర్ ప్రియాంక

నాగారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫణిగిరిని అడిషనల్ కలెక్టర్ ప్రియాంక సోమవారం సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నిర్మాణ పనులను ప్రారంభించి, త్వరతగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శోభారాణి మండల విద్యాధికారి బి. బాబు నాయక్, పాఠశాల ఏఏపిసి చైర్మన్ పూలమ్మ, ప్రధానోపాధ్యాయులు ఎం. నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ : రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

# వరి ధాన్యానికి బోనస్ చెల్లించాలి

## తాటికొండ సీతయ్య



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో రైతులకు వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామని ప్రకటించి ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదని, వెంటనే ప్రభుత్వం రైతులకు ధాన్యానికి ప్రభుత్వ మద్దతుతో పాటు బోనస్ రూ.500 చెల్లించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఎన్నికల నిబంధనలు అని సాకు చెప్పుతూ కాలయాపన చేస్తుందే తప్ప ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదన్నారు. ఈ సీజన్లో పంటలకు బోనస్ చెల్లించిన యెడల రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రైతాంగం ప్రభుత్వానికి తగిన శాస్తి చేస్తారని హెచ్చరించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీకి రైతాంగం పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో హాజరైన ఎమ్మెల్యేలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : ముస్లిం సోదరులకు పవిత్ర మాసం అయిన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు మండల కేంద్రంలోని మసీదులో సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ మాసపు శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడారు. హిందూ ముస్లిం భాయి భాయి అని అందరూ ఐక్యమత్యంతో కలిసి నడిసినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, అందరూ సోదర భావంతో మెలగాలని అన్నారు. ముస్లిం సోదరులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, జహంగీర్, షకీల్, జహంగీర్, మహమూద్, అబ్బాస్ అలీ,రజాక్, ఖలీల్, జానీ, బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్ యాదవ్, సురకంటి చంద్రారెడ్డి, శ్రీకాంత్, భాను,సుధీర్ రెడ్డి, వెంకన్న, ముస్లిం సహోదరులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

***యాదగిరిగుట్ట*** : సోమవారం ఇఫ్తార్ విందు పాల్గున్న భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామాల



కిరణ్ కుమార్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పోతాంశెట్టి వెంకటేశ్వర్ల. పొత్నాక్ ప్రమోద్ కుమార్. బర్రె జహంగీర్, ఎండీ అవైస్ చిస్తీ. మజర్. సలుద్దీన్. సమీర్. అఫ్రోజ్. ఫెరోజ్. హీరాకర్ శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

# స్ఫటిక లింగానికి హారతి ఇస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 21,36,071.

# ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న అనితారామచంద్రన్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ పని ప్రదేశాల్లో వేసవి కాలం దృష్ట్యా కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనితారామచంద్రన్ సోమవారం అధికారులకు సూచించారు. మండలంలోని వంగపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. చెరువు పూడికతీత పనుల్లో నిమగ్నమైన కూలీలను పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేతనాలు సకాలంలో అందించాలని ఈ సందర్భంగా అనితారామచంద్రన్ ఆదేశించారు. డీఆర్ డీఓ, ఏపీడీ, ఎంపీడీవో తదితరులు వెంట ఉన్నారు.

# ఎల్లమ్మతల్లిని దర్శించుకున్న కాంగ్రేస్ అభ్యర్ది చామల కిరణ్ కుమార్‌రెడ్డి



భువనగిరి మేజర్ న్యూస్ : భువనగిరి పార్లమెంట్ అభ్యర్ధి చామల కిరణ్ కుమార్‌రెడ్డి భువనగిరి పట్టణ సమీపంలోని ఎల్లమ్మతల్లి దేవాలయంలోని ఎల్లమ్మతల్లిని దర్శించుకుని అమ్మవారి అనుగ్రహంను పోందారు.ఈ సందర్భంగా భువనగిరి కాంగ్రేస్ నాయకులు శిరిష్‌రెడ్డి,ఎల్లమ్మతల్లి దేవాలయ చైర్మన్ తొటకూర వెంకటేష్,హీరెకార్ శ్రీను, పిట్టల బాలరాజు,మాజీ సర్పంచ్ చుక్క స్వామి,పులిగిల్ల బాలయ్య పలువురు పాల్గోన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గుత్తా సుఖేందర్ రెడ్డి

***నల్గొండ జిల్లా బ్యూరో***



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనమే ఈ ఉగాది పండుగని, జీవితంలో వచ్చే కష్ట సుఖాలను అందరు అనుభవించాలని గుర్తు చేసేదే ఉగాది పచ్చడి అని ఆయన చెప్పారు. క్రోది సంవత్సరాది కాలం ప్రజలందరికి కలిసివచ్చి, అందరూ కూడా సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన తెలిపారు. యువత ఈ సంవత్సర కాలంలో తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

# ప్రజల మనిషి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



భువనగిరి మేజర్‌న్యూస్ః మున్సిపాల్ చైర్మన్ భాధ్యతలను చెపట్టిన దగ్గర నుండి నిత్యం భువనగిరి పట్టణ ప్రజల సమస్యలను తెలుసుకుని విడుతల వారిగా సమస్యలను పరిష్కరించుకుంటు ముందుకు సాగుతున్నారు భువనగిరి మున్సిపా చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు,అందులో భాగంగా సోమవారం రోజున వాకర్స్‌లతో పాటు నడుచుకుంటు వారి సమస్యలను తెలుసుకుని విడేతల వారిగా సరిస్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు.భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని వాకర్స్‌తో కళాశాల చూట్టు వారితో తిరిగి పలుసమస్యలను అడిగి తెలుసుకున్నాపరు. కళాశాలలో గత ప్రభుత్వ హయంలో కూలగొట్టిన ప్రహరీ గోడను, విద్యుత్ లైట్లను,కళాశాల ఆవరణలోకి వస్తున్న వివిధ రకాల జంతువుల సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురాగ,త్వరలోనే వాటిని పరిష్కరిస్తానని తెల్పారు.పురపాలక నిధులతో ఓపున్ జిమ్ త్వరలో నిర్మిస్తానని తెల్పారు.ఆనంతరం వాకర్స్ ఆద్వర్యంలో చైర్మన్‌ను సన్మానించారు.

# ప్రమాద బాధితులను పరమార్శించి, ఆర్థిక సాయం అందజేత

## ఎమ్మెల్యే మందుల సామెల్

నాగారం మేజర్ న్యూస్ః నాగారం మండల పరిధిలో పసునూరు గ్రామానికి చెందిన గొలుసు వేదస్విని, కొమ్ము సువర్ణ, గొలుసు సంధ్య, గొలుసు మోక్షిత్ వీరు ఇటీవల సూర్యాపేట అంజనపురి కాలనీ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ హైదరాబాదులోని ఆరెంజ్ హాస్పిటల్‌లో వారిని పరమార్శించి వారి కుటుంబాలకు భరోసా నింపి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

